విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆదివారం 19, నవంబరు 2023 4 పేజీలు

నాపై దాడి చేసింది అబ్దుల్ అజీజ్, జలీల్ అనుచరులే..మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మున్వర్ బాషా ఆరోపణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : తనపైన దాడి చేసింది అబ్దుల్ అజీజ్ జలీల్ వారి అనుచరులని మాజీ చైర్మన్ మున్వర్ సంచలన ప్రకటన చేశారు. నెల్లూరు నగరం లోని స్థానిక పరివార్ హెూటల్ లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో మున్వర్ భాష, కిషోర్ రెడ్డి సంయుక్తంగా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్వర్ బాష ఇటీవల తనపై జరిగిన దాడికి సంబంధించి విషయాలను వెల్లడించారు. ఈనెల 13వ తేదీన తనపై మాజీ మేయర్ అజీజ్, జలీల్, వారి అనుచరులు పథకం ప్రకారంచేసి, ఏమీ తెలియనట్లునటించి హాస్పిటల్లో చేర్పించారన్నారు. వారు హాస్పిటల్లో తన చుట్టూ చేరి కిషోర్ రెడ్డి అనుచరులు నామీద దాడి చేశారని చెప్పడంతో ఆ స్థితిలో తాను మాట్లాడలేక కిషోర్ రెడ్డి తనపై దాడి చేశారని భ్రమించి అదేవిధంగా హాస్పిటల్లో చెప్పడం జరిగిందన్నారు.తాను హాస్పిటల్లో కోలుకున్న తర్వాత సీసీ ఫుటేజ్నినిశితంగా పరిశీలించానని వాస్తవాలు తెలుసుకున్నానని, అబ్దుల్ అజీజ్ జలీల్ వారి అనుచరులు తనను పిలిపించి కారులో

2లో

వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం

టిడిపి ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు పిలుపు

విశాలాంధ్ర – కావలి: కనీసం రహదారులను కూడా నిర్మించలేని వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపుదామని కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం, జనసేన పార్టీల ఆధ్వర్యంలో శనివారం కావలి – తుమ్మలపెంట రోడ్డులో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు సమక్షంలో "గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది" కార్యక్రమం నిర్వహించారు. ఇరు పార్టీ శ్రేణులు "డౌన్ డౌన్ సీఎం", "రోడ్లు వేయలేని సీఎం దిగిపోవాలి", "చేతకాని ప్రభుత్వం గద్దె దిగాలి" అంటూ నినాదాలు చేశారు. పార్టీ నేతలు మాటాడుతూ వైసీపీ ప్రభుత్వం కనీసం రహదారులను నిర్మించలేని దిక్కుమాలిన పరిస్థితిలో ఉందని, కనీసం గోతులను కూడా పూడ్చలేని దుస్థితిలో ఈ చేతకాని ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని దుయ్యబట్టారు. అనంతరం టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు మాట్లాడుతూ తుమ్మలపెంట రోడ్డు దుస్థితిపై గతంలో ఎన్నో మార్లు నిరసన వ్యక్తం చేసామని, ఇక్కడి శాసనసభ్యులకు ఒక్క దోచుకోవడం తప్ప మరొక ధ్యాసే లేదని విమర్శించారు. నేడు టీడీపీ, జనసేన సంయుక్తంగా "గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది" అనే కార్యక్రమాన్ని చేపట్టామని, ఇప్పటికైనా ఈ రోడ్డుపై కాసింత కనికరంతో గుంతలు పూడ్చాలని కోరారు. ఈ రోడ్ల దుస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉందని, ప్రజలకి ఎవరు అభివృద్ధి చేస్తారు? ఎవరు దోచుకుంటారో అర్థం అవుతుందని, రాబోయే రోజుల్లో ప్రజలే వైసీపీకి బుద్ధి చెప్పి తెలుగుదేశం, జనసేనల ఐక్య అభ్యర్థులను గెలిపించుకొని రాష్ట్రంలో సుపరిపాలనకు స్వాగతం పలికెందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేసిన టిడిపి, జనసేన శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్ బాబు, జ్యోతి బాబురావు, కాకి ప్రసాద్, బొట్లగుంట శ్రీహరి నాయుడు, జనసేన నాయకులు పొబ్బా సాయి విటల్, గుడిపల్లి వెంకయ్య, మన్నేపల్లి రిషికేష్, ఆలా శ్రీనాద్, సుధీర్, వెంగలశెట్టి కల్యాణి, తదితర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల అభీష్టం మేరకే దేవాలయాలను నిర్మాణం : మంత్రికాకాణి గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజల అభీష్టం మేరకు పెద్దఎత్తున దేవాలయాలనునిర్మిస్తున్నట్లు వ్యవసాయ శాఖమంత్రికాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పొదలకూరు మండలం వరదాపురంలో టిటిడి శ్రీవాణి ట్రస్ట్ నిధులు 10 లక్షలు, దాతల సహకారంతో నిర్మాణం పూర్తి చేసుకున్న వరసిద్ధివినాయకస్వామి ఆలయంలో విగ్రహప్రతిష్ట,మహా కుంభాభిషేక పూజల్లో మంత్రిపాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ. 10 లక్షలు టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ నిధులతో, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలు కోరుకున్న ఆలయాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. సుమారు 100 దేవాలయాలనుసర్వేపల్లినియోజకవర్గంలో నిర్మించాలన్నసంకల్పంతో ఆలయాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టామన్నారు. వరదాపురంలోఎప్పటినుంచో వినాయకస్వామి ఆలయాన్ని నిర్మించాలని ప్రజలు అడుగుతున్నారని, నేటితోవారి చిరకాల కోరిక నెరవేరిందన్నారు. ఇందుకు సహకరించిన టీటీడీ మాజీ చైర్మన్ వైవిసుబ్బారెడ్డి, ప్రస్తుత చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డి, దాతలు, స్థానిక ప్రజలకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో మౌలిక వసతులతో పాటు ప్రజలు కోరుకున్న దేవాలయాలను నిర్మించేందుకు మరింత కృషి చేయనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించినప్పుడు ప్రజలుకోరిన అన్నిసమస్యలను పరిష్కరిం చామని

2లో

మరోసారి జగన్‌ను సీఎం చేసుకుందాం

కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి

విశాలాంధ్ర – కావలి: ప్రతి పేదవాడికి, అర్హులైన ప్రతి ఒక్కరికీ తారతమ్యాలు లేకుండా సంక్షేమ పథకాలను అందజేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 12వ వార్డులో శనివారం పర్యటించిన ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. 12వ వార్డు వైసిపి ఇన్చార్జి చేవూరు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రెండో రోజు జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కావలి పట్టణ వైసిపి అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, వైసీపీ నాయకులు ప్రముఖులు పాల్గొన్నారు. కిరణ్ కుమార్, తన అనుచరులు ఎమ్మెల్యేకు గజమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకోవడంతోపాటు వాటిని వెంటనే పరిష్కరించేందుకు వీలు కలుగుతుందని, ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడంతో ప్రజలు ఎంతో సంతోషపడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చని చంద్రబాబు మనకి వద్దని, గత టీడీపీ పాలకులు డ్వాక్రా రుణాలను మాఫీ చేయకుండా మహిళలను మోసం చేశారని, దీని వలన డ్వాక్రా గ్రూపులు నిర్వీర్యం అయ్యాయని ఆయన అన్నారు.

ప్రజలు మళ్ళీ సిఎం జగన్మోహన్ రెడ్డి కావాలని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. మన నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా,పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని మళ్ళీ సిఎం జగన్మోహన్ రెడ్డి రావాలని, ప్రజల నమ్మకాన్ని నిజం చేస్తూ ప్రతి ఊరిలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ నిర్మించారని, ప్రభుత్వ పాఠశాల ఆధునీకరణ చేసి అభివృద్ధి పథంలో సిఎం జగన్మోహన్ రెడ్డి నిలిపాడని ఎమ్మెల్యే అన్నారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక డ్వాక్రా రుణాలను విడతల వారిగా మాఫీ చేస్తున్నారని ఆయన తెలిపారు. అమ్మవడి, విద్యాకానుక, వసతి దీవెన, ఆసరా, చేయూత, రైతు భరోసా,పేదలకు ఇళ్ల స్థలాలు వంటి అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజల జీవితాలలో వెలుగులు

2లో

ప్రైవేటు పాఠశాలలకు భారీ ఊరట.!

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి పోరాట ఫలితం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మొట్ట మొదటిగా గెలిచిన వెంటనే ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రైవేటు పాఠశాలలకు ఇస్తున్న 3 సంవత్సరాల రెన్యువల్‌ను 8 సంవత్సరాలకు పెంచిన విషయం అందరికీ తెలిసిందే. అలానే ప్రస్తుతం, గతంలో మూడు సంవత్సరాలకు గుర్తింపు పొంది ఉన్న పాఠశాలలకు రెన్యువల్ తో సంబంధం లేకుండా 8 సంవత్సరాలు గుర్తింపు లభించేలా చూడాలని మంత్రి, ముఖ్యమంత్రి, కోరిన పిమ్మటవారు స్పందిస్తూ గతంలో మూడు సంవత్సరాలగుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలన్నింటికి కూడా 8సంవత్సరాలు గుర్తింపు లభించేలా జీవో ఇవ్వడం జరిగింది. దీనివలన రాష్ట్రంలో సుమారు2 వేలకు పైగా ప్రైవేట్ పాఠశాలలు 3 సంవత్సరాలను పూర్తిచేసుకుని కొత్తగా రెన్యువల్‌కు అప్లై చేయకుండానే 8 సంవత్సరాల రెన్యువల్ గుర్తింపు దక్కడం గొప్ప పరిణామం.. ఈ జీవో విడుదల కావడంపై ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు హర్షం వ్యక్తం చేశాయి. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఇప్పటికే 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పాఠశాలలు రెన్యువల్‌కు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు ఇబ్బంది పడుతున్న తరుణంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ప్రభుత్వంతో

చేసిన చర్చల ఫలితంగా వారుఆఫ్ లైన్ ద్వారా కూడా రెన్యువల్చేసుకునేందుకు అవకాశం కల్పించారు.పదిసంవత్సరాలపూర్తి చేసుకున్న పాఠశాలలు రెన్యువల్కుదరఖాస్తుచేసుకునేందుకు ఎమ్మెల్సీల విజ్ఞప్తి మేరకు 31డిసెంబర్ 2023 వరకు గడువు పొడిగించడం జరిగింది.ఇలా ప్రభుత్వంతో చర్చించిన మూడు ప్రధానమైన అంశాల గురించి ప్రభుత్వం చాలా సానుకూలంగా నిర్ణయం తీసుకొని ఈరోజు జీవో నెం:90 ను విడుదల చేశారు. ఈ జీవో విడుదల చేయడంలో సహాయ సహకారాలు అందించిన మంత్రి బొత్స సత్యనారాయణకి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డికి, ముఖ్యమంత్రికిఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్నటువంటి అన్నిప్రైవేటుపాఠశాలయజమాన్యాలు హర్షం వ్యక్తం చేశాయి.

అబ్దుల్ అజీజ్, జలీల్ అనుచరులే..మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ముస్వర్ బాషా ఆరోపణ

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కించుకొని కిషోర్ రెడ్డి ఫ్యాక్టరీదగ్గరికితీసుకుని వెళతామంటూ చెప్పిమధ్యలోదాడికి పాల్పడినట్టు ముస్వర్ ఆరోపించారు. తనను అజీజ్, జలీల్ వారి అనుచరులు కారులో ఎక్కించుకొని కిషోర్ రెడ్డి దగ్గరకు అంటూ వెళ్ళిన ఆ 20 నిమిషాలు ఏమి జరిగిందో జిల్లా పోలీస్ అధికారులు సమగ్రంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు.వాస్తవాలు వెల్లడించేందుకే మీడియా ముందుకు వచ్చినట్లు ఆయన ప్రకటించారువ్యాపారవేత్త కిషోర్ రెడ్డి మాట్లాడుతూ వ్యాపార లావాదేవీలలో తనకు ముస్వర్ భాషా మధ్య కొంతమేర వాగ్వివాదం జరిగిన విషయంవాస్తవమేనని కానీ ఆయనపై దాడి చేసేఅంత ఇద్దరి మధ్య గొడవలు ఏమీ లేవన్నారు. తనను ఇరికించేందుకు కుట్ర జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.సీసీ ఫుటేజీ పరిశీలించి వాస్తవాలను ముస్వర్ తెలుసుకున్నారని అందుకనే సంయుక్తంగా ఈ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు.

దేవాలయాలను నిర్మాణం : మంత్రికాకాణి గోవర్ధన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ప్రధానంగా సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు, తాగునీటి సౌకర్యం, నాడు నేడు అభివృద్ధి పనులు, రైతు భరోసా కేంద్రం, సచివాలయం భవన నిర్మాణం మొదలైన అభివృద్ధి పనులకుసుమారు 15 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి వివరించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజలు కోరుకున్న అన్ని పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.తొలుత ఆలయానికి విచ్చేసిన మంత్రికి స్థానిక నేతలు,అర్చకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయ ప్రారంభ శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పెద్దఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

జగన్‌ను సీఎం చేసుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

నిపాయన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య దళారీ వ్యవస్థ, మధ్యవర్తి, లంచాలు లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్క పేదవారికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్సిపి అని ఎమ్మెల్యే అన్నారు. గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి జగనన్న అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఎవరికైనా పథకాలు రాకుంటే వాటిని పరిష్కరించాలంటూ సచివాలయ ఉద్యోగులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కనమర్లపూడి నారాయణ, పందిటి కామరాజు, జనిగర్ల మహీంద్ర యాదవ్, గంధం ప్రసన్నాంజనేయులు, షాహుల్ హమీద్, కుందుర్తి సీనయ్య, కుందుర్తి కామయ్య, కనపర్తి రాజశేఖర్, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

డోర్ డెలివరీ సేవల వినియోగదారులకు చీరలు బహూకరణ

విశాలాంధ్ర - కావలి: ఏపియస్ ఆర్టీసీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న డోర్ డెలివరీ మాసోత్సవాలలో భాగంగా శనివారం కావలి కార్గో కేంద్రంలో లక్కీ డిప్ నిర్వహించి ముగ్గురు విజేతలకు విలువైన ఫాన్సీ చీరలను బహూకరించారు. పట్టణా నికి చెందిన వస్త్రవ్యాపార ప్రముఖులు ఐ వి సుబ్బారావు లక్కీ డిప్ నిర్వహించి విజేతలను ప్రకటించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అల్లూరుకు చెందిన బి గురుమూర్తి, పట్టణానికి చెందిన యస్ రవికుమార్, ఆర్ మణి బహుమతులు పొందారు. మాసోత్సవాలలో భాగంగా కనీసం 4 పార్శెల్లను బుక్ చేసిన వినియోగదారుల పేర్లలో ముగ్గురిని ప్రతీ శనివారం లక్కీడ్రా ద్వారా ఎంపిక చేసి విలువైన బహుమతులు అందజేస్తామని డిపో సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం. రామకృష్ణ పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యం రమేష్ బాబు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ దాకారపు రవిప్రకాష్, ఉద్యోగసంఘ నాయకులు యస్కె యం మస్తాన్, వెంకటేశ్వర్లు, యస్కె కలాం,కె వి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కొండికందుకూరు లేఅవుట్ మీ టిడిపి ఎమ్మెల్సీదే

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కొండికందుకూరు గ్రామంలో వేసిన జగనన్న లేఔట్ మీ టిడిపి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ది అని మీకు దమ్ముంటే శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య బ్యాంకు ఖాతాలను చూసుకో అని వైసీపీ ముఖ్య నాయకులు టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావుకు ఒక ప్రకటనలో సవాల్ విసిరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండి కందుకూరు వద్ద అర్బన్ పరిధికి సంబంధించి నిరుపేదలకు ఇచ్చిన జగనన్న లేఅవుట్ ని టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్యే దివి శివరాంలు వారి కార్యకర్తలతో కలిసి పరిశీలించి అబద్ధపు మాటలు చెబుతూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని వారు మండిపడ్డారు. నిజ నిజాలు తెలుసుకోకుండా స్థానిక శాసనసభ్యులపై అబద్ధపు అసత్య ప్రచారాలు చేస్తూ ముందుకు పోవాలని నోటికి వచ్చినట్లు మాట్లాడడం సరికాదని వారు హెచ్చరించారు. కొండికందుకూరులో ఉన్న జగనన్న లేఅవుట్ కి వైసీపీ నాయకులకు ఎటువంటి సంబంధం లేదని అది నువ్వు ముందు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఆ లేఔట్ పట్టణానికి దూరంగా ఉందని విలేకరులు ఎమ్మెల్యే దృష్టికి గతంలో తీసుకురావడం జరిగిందని దాంతో ఆ విషయాన్ని జిల్లా అధికారులతో మాట్లాడి ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అనంతరం ఆ కమిటీ పరిశీలించిన తర్వాతే ఇక్కడ ఇవ్వటం జరిగిందని వారు అన్నారు. టిట్కో గృహాలకు రంగులు పూసి ఇచ్చారని చెప్పటంలోనే మీ నాయకత్వం అర్థమవుతుందని కందుకూరు నియోజకవర్గ ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితి లేదని రానున్న ఎన్నికల్లో తమ ఓట్లతో మళ్లీ ఎమ్మెల్యేగా మానుగుంట మహీధర్ రెడ్డిని గెలిపించుకొని మీకు తగిన బుద్ధి చెప్తారని వారు అన్నారు. ప్రకటన ఇచ్చిన వారిలో వైసిపి మండల అధ్యక్షులు వెంకట్రావు, వైసీపీ జెసిఎస్ కన్వీనర్ చీమల వెంకటరాజా, ఎంపీపీ ప్రతినిధి ఇంటూరి మాధవరావు, జడ్పీటిసి ప్రతినిధి తొట్టెంపూడి శ్రీనివాసులు, కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు తదితరులు ఉన్నారు.

వైసీపీలో ప్రజా వ్యతిరేక పాలన

వైసీపీ మాకొద్దు..టీడీపీనే కావాలి

మాజీ మంత్రి పొంగూరు నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు నగరం 45డివిజన్ లో బాబు షూరిటీ భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్చార్జి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. డివిజన్ ఇన్చార్జి డాక్టర్ జెడ్ శివ ప్రసాద్ ఆధ్వర్యంలోనారాయణకి డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నారాయణ డివిజన్లో పర్యటిస్తూ..బాబు షూరిటీ - భవిష్యత్ కు గ్యారెంటీ మేనిఫెస్టో కరపత్రాలను దుకాణాలకు, ఇంటింటికి పంపిణీ చేస్తూవైసీపీ అరాచక పాలనను తెలియజేశారు.అనంతరం మాజీ మం త్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందనా తయారైందని వైసీపీ ప్రభుత్వం తీరును ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్య పరిపాలన ఈ రాష్ట్రంలో లేదని ఆరోపించారు.ఇప్పటికే ప్రజలు జగన్ ప్రభుత్వంపై విసిగిపోయారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే...రాష్ట్ర ప్రజలందరికి మంచి పరిపాలన అందిస్తామని నారాయణ హామీ ఇచ్చారు. గత టీడీపీ హయాంలోనే...సంక్షేమాన్ని..అభివృద్ధిని సమానంగా చూశామని...ప్రజలకి ఎనలేని సేవలు అందించామని ఆయన గుర్తు చేశారు. 2024లో అధికారంలోకి రాబోయే తెలుగుదేశం పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు. 45వ డివిజన్ డాక్టర్ జెడ్ శివ ప్రసాద్ మాట్లాడుతూరాష్ట్ర భవిష్యత్ బాగుండాలంటేఖచ్చితంగా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు.అదే విధంగా... నెల్లూరులో నారాయణ భారీ మెజారిటీతో విజయం సాధించడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పుట్ట అజయ్.45వ డివిజన్ అధ్యక్షుడు తంబీ సుజన్..యూనిట్ ఇంచార్జ్ ఎద్దు మహేష్.మద్దెల సురేంద్ర.టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

బాలిక తల్లికి హామీ ఇచ్చిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : అభ్యుదయ పాఠశాలలో ఉపాధ్యాయురాలు బాలికను దండించిన విషయంపై బాలిక తల్లి దేవళ్ల శ్రావణి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ను శనివారం ఫోన్ ద్వారా ఆశ్రయించింది. ఈ సందర్భంగా ఆమె కూతురికి ఉపాధ్యాయురాలు చేతి వ్రేలు పై చేసిన గాయంపై వివరించింది. సమస్యను తెలుసుకున్న బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ పద్మావతి స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వారి సూచన మేరకు బాలిక తల్లి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయటం జరిగింది. మాకు న్యాయం జరిగేంత వరకు నా పోరాటం ఆగదు అని నిరుపేదలు అంటే ఇంత చులకన భావనా అని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. పేదరికంతో బాధపడుతూ నా కూతుర్ని బాలికా సదనంలో ఉంచి అభ్యుదయ పాఠశాలలో చదివించుకుంటున్నానని తెలిపింది. ఈనెల 7వ తేదీ హోంవర్క్ రాయలేదనే కారణంతో అభ్యుదయ పాఠశాలలోని ఉపాధ్యాయు రాలు కొట్టడంతో నా కూతురికి కుడి చేతి వేలికి బలమైన గాయం తగిలి ఎముక విరగడం జరిగిందని తెలిపింది. ఈ విషయమై వారిని అడగటానికి వెళ్ళినప్పుడు మేము కొట్టలేదు మీ పాపే తలుపు సందుల్లో చేతులు పెట్టి నలిగిందని చెప్పడం జరిగిందని పాప ఉండే బాలికాసదనం పేరు చెప్పారు. బాలికా సదనంలో అడగగా ఇక్కడ కాదు పాఠశాలలోనే ఉపాధ్యాయురాలు కొట్టిందని మీ కుమార్తె మాకు చెప్పడం జరిగిందని అంటున్నారు. అయితే మా పాప తోటి విద్యార్థులు కూడా ఉపాధ్యాయురాలు స్కూల్లోనే కొట్టిందని చెప్పారని తెలిపింది. అయితే ఆ ఉపాధ్యాయురాలు చేసిన తప్పును ఒప్పుకోకుండా ఒకరిపై ఒకరు చెప్పుకుంటు న్నారని మాకు న్యాయం జరగాలని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ను ఆశ్రయించడం జరిగిందని ఆమె అన్నారు. మా సమస్యను విన్న ఆమె స్పందించి మాకు న్యాయం చేస్తారని చెప్పడం జరిగిందని ఆమె స్పందించడంతో నాకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగిందని ఆమె తెలిపారు.

ఉద్యోగ నిర్వహణలో లోపాలపై ప్రవీణ్ ప్రకాష్ మండి పాటు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రంలో ఉలవ పాడులోని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యాయుల పనితీరుపై తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం చేశారు. పాస్ పర్సంటేజ్ తక్కువగా ఉండటంతో విద్యార్థులలో సృజనాత్మకత నెలకొల్పటంలో విఫలమవుతున్నారన్నారు.అనంతరం కళాశాలలోని తరగతి గదులను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులు చదువుకోవటానికి అవసరమైన లైట్లు లేకపోవడంతో అధికారులపై మండిపడ్డారు. మరోసారి ఇలాంటి తప్పు జరిగితే విధులను తొలగిస్తానని హెచ్చరించారు.

60 అడుగుల రోడ్డులో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు పట్టణంలోని 60 అడుగుల రోడ్డులో ఉన్న లో-ఓల్టేజి సమస్యను అధికారులు పరిష్కరించారు.గత కొన్నేళ్లుగా లో- ఓల్టేజి కారణంగా నివాస గృహాల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.శాసనసభ్యుల మహీధర్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లారు.దీంతో స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు 60 అడుగుల రోడ్డులో నూతనంగా 100కేవి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ ట్రాన్స్ఫార్మర్ వలన సాయినగర్,60అడుగుల రోడ్డులో ఉన్న గృహాలకు విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా అవుతుందని విద్యుత్ శాఖ ఏ.డి.ఈ రాఘవేంద్ర, పట్టణ ఏ.ఈ నరసింహారావులు తెలిపారు.

యానాదుల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ పాదయాత్రలో నాలుగవ రోజు నెల్లూరు సిటీ పరిధిలోని 12వ డివిజన్‌లో మంగళ దిబ్బ కోరుమామిడి తోట ప్రాంతాలను సందర్శించారు. అక్కడ ప్రధానంగా కాలనీలలో డ్రైనేజీ సమస్య వీధిలైట్లు సమస్య అలాగే గత 30 ఏళ్ల నుంచి ఇండ్లు వేసుకుని నివాసాలు ఉంటే వారికి ఎప్పటికీ కూడా హక్కు పత్రాలు సమర్పించ లేదన్నారు. ఒక్కొక్క ఇంట్లో రెండు మూడు కాపురాళ్లవారు వివాసాలుంటే ప్రక్కనే ఉన్న డంపింగ్ యార్డ్‌లో నిర్మిస్తున్న జగనన్న గృహాలలో ఇవ్వకుండా ఎక్కడో దూరంగా ఉన్నా వైఎస్ఆర్ నగర్ జనార్దన్ రెడ్డి కాలనీలలో వారికి ఇల్లు కేటాయించడం దారుణమన్నారు. అక్కడికి పోలేక కేటాయించిన ఇల్లు ఇప్పటికీ ఇవ్వనందున చాలా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు గిరిజన సంఘం నాయకులు దృష్టికి తెచ్చారు. కొంతమంది ఇండ్ల స్థలాలు లేక ఇబ్బందిపడుతున్నారన్నారు. రేషన్ కార్డులు పింఛన్ కార్డులు లేవన్నారు. అనంతరం10 మంది సభ్యులతో స్థానిక కమిటీ ఏర్పాటు చేశారు. అందులో సుబ్బారావు నారాయణ మల్లీశ్వరి నాగరాజు లను కమిటీ బాధితులుగా ఏర్పాటు చేసి రాబోయే రోజుల్లో గ్రామంలో అన్ని సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బిఎల్ శేఖర్ ప్రధాన కార్యదర్శి ఏకుల సుబ్రమణ్యం మహిళా అధ్య క్షురాలు ఏకుల లక్ష్మి ఉపాధ్యక్షులు ఇండ్లరవి, స్థానిక కమిటీ నాయ కులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇండ్ల సమస్యను స్థానిక సర్పంచి యనమల హరిబాబు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి నంది పోగులరమణయ్య, వివాద పూరితమైన లోక నాథం మరదలైన లక్ష్మికి పేరం సంపూర్ణకు స్థలాలను అప్పగించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం:గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం బుచ్చిరెడ్డిపాలెం శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెజవాడ బుజ్జమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ఎం.సుజాత మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను, భాషా సామర్థ్యాలను వెలికి తీయడానికి ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కే. మంజులత, జిల్లా రిసోర్స్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జెవిడిపథకాలకు జాయింట్ఎకౌంట్ ఉత్తర్వులు రద్దుచేయాలి:ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : విద్యాదీవే న,వసతి దీవెన పథకాలకు తల్లి ఖాతాతో విద్యార్థికి కూడా ఉమ్మడిగా బ్యాంక్ అకౌంట్ ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను భారత విద్యార్థి ఫెడరేషన్ నెల్లూరు జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. వెంటనే ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎం. శ్రీహర్ష పి. శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యాదీవెన, వసతి దీవెన పథకాలు ప్రారంభం నుండి తల్లి ఖాతాలో నిధులు జమ చేస్తున్నారన్నారు. ఇప్పుడు కొత్తగా విద్యార్థిని కూడా చేర్చి జాయింట్ అకౌంట్ చేయడం వలన కొత్తగా వచ్చే ప్రయోజనం ఏమటని ప్రశ్నించారు. వసతి దీవెన 20 వేలు ఇస్తామని హామీ ఇచ్చి 10 వేలు మాత్రమే ఇస్తున్నారు. దీని వలన రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.1600 కోట్లు మిగల్చుకుందన్నారు. ఇవన్ని చూస్తుంటే కొత్తగా పెట్టిన నిభంధన కూడా పథకాల్లో కోతలు విధించేందుకే అని స్పష్టంగా అర్థం అవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ అకౌంట్ నిబంధనను రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 1600 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నెల్లూరు నగర కార్యదర్శి వి,నరేంద్ర, చరణ్, మనోజ్, కాశీఫు, పాల్గొన్నారు.

కోవూరు వైకేఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కోవూరు వై కే ఆర్ కె గవర్నమెంట్ డిగ్రీ కళాశాలక్ష డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నజనరల్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటిలో 11 టీమ్‌లు పాల్గొన్నాయి. కళాశాల గ్రంథాలయ అధికారి డాక్టర్.ప్రభాకర్ ఆధ్వర్యంలో డా: రామాంజ నేయులు, డా.శ్యామల కుమార్, మధుసూధనరావు, డా:అచ్యుత రావు, డా.సుదర్శన్ డా.లావణ్య, డా.శోభారాణి, డా.విజయ సహకారంతో ఈ క్విజ్ పోటీలను ఆసక్తికరంగా నిర్వహించారు. విజేతలకు 20న జరిగే ముగింపు సమావేశంలో బహుమతులు అందజేశారు.

గ్రంథాలయ వారోత్సవాలలో విద్యార్ధులకు పోటీలు, బహుమతులు-ధనమ్మ

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు స్థానిక గ్రంథా లయ వారోత్సవాలలో భాగంగా ఐదవ రోజు గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం వ్యాసరచన వకృత్వ క్విజ్ మరియు క్రీడల పోటీలు నిర్వహించడం జరిగిందని గ్రంథా లయ ఇంచార్జి ధనమ్మ తెలియజేసారు.ఈ సంద ర్భంగా ధనమ్మ మాట్లాడుతుఈ పోటీలో గెలు పొందిన వారికి చివరి రోజు సోమవారం బహుమతులు ఇవ్వడం జరుగుతుందని గ్రంథాలయ అధికారిని జే ధనమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వర్, వెన్నెల మేడం, గ్రంథాలయ సహాయకుడు కే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రాయితీ శనగ విత్తనాలు పంపిణీ : సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు మండలంలోని కొండికందు కూరు రైతు భరోసా కేంద్రంలో సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య, గ్రామ వ్యవసాయ సలహా మండలి అధ్య ర్యంలో రైతులకు 40శాతం రాయితీతో కాక్ 2 శనగ విత్తనాలను బయోమెట్రిక్ విధానంలో పంపిణీ చేశారు. 124 మంది రైతులు నమోదు చేయడం ద్వారా 147.60 క్వింటాల్ పంపిణీ చేశారు. అలాగే ఖరీఫ్ పంట నమోదు ధృవీకరణ పత్రాలను140 మంది రైతులకు పంపిణీ చేశారు.గ్రామ సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ వి.చంద్రిక, గ్రామ సలహా మండలి అధ్య క్షుడు బొడపాటి వెంకటేశ్వర్లు, రైతులు బొడపాటి మాలకొండయ్య, పిర్ల మాలకొండయ్య, చిమట ప్రభాకర్ ,కొత్తపల్లి ప్రసాద్, పిర్ల రమాదేవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేషన్ వాహనాలపై మోడీ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర -నెల్లూరు టౌన్ :రేషన్ వాహనాలపై నరేంద్రమోడీ చిత్ర పటాన్ని ఏర్పాటు చేయాలని భారతీయ జనతా యవమోర్చా నెల్లూరు జిల్లా అధ్యక్షులు గుత్తా అశోక్ నాయుడు ఆధ్వర్యంలో జిల్లాలోని పలు మండలాల్లో తాసిల్దారులకువినతిపత్రాల అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అశోక్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని రేషన్ వాహనాలపై నరేంద్ర మోడీ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్ళూరు నవీన్ కుమార్,నరేష్ పాల్గొన్నారు.

ఏఎస్పేట తాసిల్దారుగా నాగరాజు

విశాలాంధ్ర -అను మసముద్రంపేట: ఏఎస్ పేట మండల ఎఫ్ఎసి తాసిల్దారుగా నాగరాజు శనివారం ఉద్యోగ బాధ్య తలు స్వీకరించారు. ఏఎస్పేటలో పని చేస్తున్న హన్నుక్ బాబు సెలవులు వెళ్లారు. దాంతో సంఘంలో తాసిల్దారుగా పనిచేస్తున్న నాగరాజును జిల్లా కలెక్టర్ ఎఫ్ఎసిగా ఏఎస్ పేటకు బదిలీ చేశారు. శనివారం ఆయన ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.రెవెన్యూ సమస్యల పరిష్కారానికి వీఆర్వో లు, అధికారులు సమిష్టిగా పనిచేసి సమస్యల పరిష్కారాని కి కృషి చేయాలని కోరారు. గ్రామ రెవెన్యూ అధికారులు, కార్యాలయ డిటి,ఆర్ఐలతో సమా వేశమయ్యారు. ప్రస్తుతం జరుగుతున్న అసైన్మెంట్ కమిటీ లబ్ధిదారుల ఎంపిక, చుక్కల భూములు, ము టేషన్లు, తదితర అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిటి సతీష్ కుమార్,ఆర్ఐ రవితేజ వీఆర్వోలు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-జలదంకి: బ్రాహ్మణకాక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం విద్యార్థులకు వ్యాస రచన, కబడ్డీ,డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు.విజేతలకు ఈ నెల 21 న బహుమతులను అందజేస్తామని గ్రంథాలయ అధికారిని విజయలక్ష్మి తెలిపారు.

అయ్యప్ప దేవాలయంలో అన్నభిక్ష

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీలోని మద్దుల మడుగు సమీపంలో వెలసిన మహావిష్ణువు అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీకమాసం మొదలు ఈనెల 14 వతేదినుండి మండలం (41)రోజులు మాలధరించి, దీక్ష బూనారు. స్వాములకు మధ్యాహ్నం అన్నప్రసాదం, రాత్రి బిక్ష ప్రసాదం ఉభయదాతలచే నిర్వహించారు. అందులో భాగంగా ఐదవ రోజు రోజున శనివారం స్వాములకు మధ్యాహ్నం అన్నదాన కార్య క్రమాన్ని ఉభయ దాతలు దివం గత నేత ఎంపిపి చెన్ను బాలకృష్ణ రెడ్డి కుటుంబసభ్యులు,కూ రాకు వరప్రసాద్ కుటుంబ సభ్యులు, సింహ వివేక నందరెడ్డి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ప్రత్యేకంగా రాపూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభా కర్, ఎస్ఐ మాల్యాద్రి స్వామి వార్లను దర్శించుకున్నారు. ఈ కార్య క్రమంలో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వా ములు పాల్గొన్నారు, భక్తులు పాల్గొన్నారు.

22 నుండి ధర్మ ప్రచార వారోత్సవాలు

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : మండలంలోని జొన్నవాడ గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మ వారి ఆలయంలో సనాతన ధర్మం పరిరక్షణార్థం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సూచనలు మేరకు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సహాయ సహకారంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదశాలతో ధర్మ ప్రచార వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఐదు మండలాల్లోని ముఖ్య ప్రదేశాలను శనివారం దేవస్థానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు, దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వ హణాధికారి విరుపావర్ఝుల గిరికృష్ణ పరిశీలించారు. ఈనెల22 నుండి నవంబర్ 28 వరకు అత్యంత వైభవంగా జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, సిబ్బంది వివిధ మండలంలోని స్థానికులు మావులూరు శ్రీనివాసులు రెడ్డి , ఇందుకూరుపేట, వీర చలపతి , కొడవలూరు, అచ్యుత్ రెడ్డి, విడవలూరు, పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, నిరంజన్ రెడ్డి , కోవూరు వారు పాల్గొన్నారు.

విక్రమ సింహపురి యూనివర్సిటీలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : విక్రమ సింహపురి యూనివర్సిటీలో డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ ఆంధ్ర విద్యార్థి సంఘం,ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వీసి సుందరవల్లి రిజిస్ట్రార్ రామచంద్ర రెడ్డి ప్రిన్సిపాల్ విజయ ఆనంద్ కుమార్ బాబు పుష్పాంజలి ఘటించారు.సుందరవల్లి మాట్లాడుతూ మన యూనివర్సిటీలో ఉన్న ప్రతి అమ్మాయి తనకు సమస్య వస్తే ఝాన్సీ లక్ష్మీబాయి లాగా తయారవ్వాలి. అప్పట్లో ఝాన్సీ లక్ష్మీబాయిశత్రువులతో విరోచితంగా పోరాడారు. రిజిస్ట్రార్ రామ చంద్ర రెడ్డి, ప్రిన్సిపాల్ విజయ ఆనంద్ కుమార్ బాబు, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ మధుమతి, ఆంధ్ర విద్యార్థి సంఘం నాయకులు తురకా ప్రసాద్,డిపార్ట్మెంట్ అఫ్ సోషల్ వర్క్ ఫాకల్టీ సుబ్బారెడ్డి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది అంటూ

టీడీపీ,జనసేన వినూత్న నిరసన

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండలంలో గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది.గుంతల రోడ్లతో ఎన్నాళ్ళు మనకు ఈ పాట్లు? అని జనసేన, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కార్యాచరణ శనివారం రాపూరు నుండి గూడూరు పోవు రోడ్డు అధ్వాన స్థితి గురించి డిజిటల్ కాంపైన్ నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ వెంకటగిరి సమన్వయ కర్త గూడూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుండి ప్రతి సంవత్సరం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రోడ్ల మీద డిజిటల్ క్యాంపెయిన్ నిరహిస్తూ రోడ్లు మరమ్మత్తులు చేయ మని నిరసన తెలుపుతునే ఉన్నాం కానీ ఇప్పటికీ ఆంధ్ర ప్రదేశ్ రోడ్లు రూపురేఖలు కొంచెం కూడా మారలేదు, ఇప్ప టికైనా ముఖ్యమంత్రి ఘూడ నిద్రలో నుండి మేల్కొని ప్రజా పాలన చేయాలని, ప్రజల డబ్బుతో రోడ్లు వేయడం కూడా కష్టంగా ఉం దని విమర్శించారు.రాష్ట్ర ప్రజలు అందరూ 2024లో జనసేన, తెలుగుదేశం ప్రభుత్వాన్ని స్థాపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో రాపూరు మండల అధ్యక్షుడు పొట్టేళ్ల పెంచల స్వామి, పార్టీ నాయకులు మేకల వేమయ్య, నివాస్ సర్వేపల్లి, విజయ కుమార్, వినయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన

స్కూలు అండ్ ఎడ్యుకేషన్ రాష్ట్ర సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్

విశాలాంధ్ర-లింగసముద్రం : మండల పరిధిలో ప్రభుత్వ పాఠ శాలను రాష్ట్ర స్కూల్ అండ్ ఎడ్యుకేషనల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తొలుత మొగిలి చర్ల పాఠశాలను తనిఖీ చేసే విద్యార్థుల సంఖ్యను బోధన సామర్థ్యాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు విద్యాశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గంగపాలెం ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. నాలుగో తరగతి విద్యార్థులు నోట్ పుస్తకాలు పాఠ్యాం శాలను పూర్తిగా పొందుపరచటం గమనించి ఉపాధ్యాయుడు అశోక్ కుమార్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్జెడి ప్రసాద రావు జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని సబ్ కలెక్టర్ శోబిక, కందుకూరు ఉపవిద్యాశాఖ అధికారి శ్రీనివాసులు, రవి కుమార్, శివకుమార్, సుబ్బారెడ్డి, తాసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

మాలకొండ ఆదాయం రూ.80.05.800

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని మాలకొండ లక్ష్మి నరసింహ స్వామికి శనివారం భక్తుల నుండి రూ.80.05.800 ఆదాయం లభించినట్లు ఆలయ సహాయ కమిషనర్ కేబి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.అష్టోత్తర టిక్కెట్ల ద్వారా రూ.12.550, కుంకుమార్చన ద్వారా రూ.28.400 వివాహాల ద్వారా రూ.8000, తలనీలాల ద్వారా రూ 30.275 వాహనాల ద్వారా రూ.3.300, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.2.34.900, స్థల పురాణం పుస్తకాల ద్వారా 10.40, రూము అద్దెల ద్వారా రూ. 33.380 కబుర్లు ద్వారా రూ 6.300 లడ్డు ప్రసాదములు ద్వారా రూ.2.01.905 అన్నదానం ద్వారా రూ.2.37.070 విరాళం ద్వారా రూ. 8.600 ఆదాయము లభించినట్లు ఆలయ సహాయ కమిషనర్ కేబీ శ్రీనివాసరావు తెలియజేశారు.

పెనుశిల లక్ష్మీనరిసింహస్వామికి కళ్యాణం, సహస్ర దీపాలంకరణ

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో శనివారం సందర్భంగా ఉదయం గం.4 అభిషేకం, గం.10.30 కి కళ్యాణో త్సవం, సాయంత్రం గం.5.30.లకు చెంచు లక్ష్మీ, ఆదిలక్ష్మి సమేతనరసింహ స్వామికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు, వేదపండి తుల మంత్రోచ్చరణలతో మంగ ళ వాయిద్య,గిరిజనుల వాయి ద్య నడుమ సహస్రదీపాలంకరణ సేవ(ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించారు. భక్తులకు ఎటు వంటి లోటు పాట్లు లేకుండా క్యూలైన్లు, మంచి నీరు సరఫరా, అన్నదానం ఆలయ అసిస్టెంట్ కమీషనర్, కార్యనిర్వహణ అధికారి పర్వేక్షణలో నిర్వహించారు.

మాట తప్పే చంద్రబాబును నమ్మొద్దు : ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు : ప్రజలకు ఇచ్చినప్రతి మాటను నెరవేర్చడంలో ప్రతిసారిమాటతప్పే చంద్ర బాబును ప్రజలు నమ్మవద్దని నెల్లూరు పార్లమెంట్ సభ్యు లు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్రెడ్డి పిలుపు నిచ్చారు. ప్రజలకుఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చిన సీఎం జగన్ కాకుండాపొరపాటున చంద్రబాబు నాయుడు అధికారం లోకి వస్తే ప్రస్తుతం కొన సాగు తున్న ప్రజా సంక్షేమ పథకాలు75% ఆగిపోవడం ఖాయమని ఈ విషయాన్ని ప్రజలు జాగ్రత్తగా ఆలోచించాలన్నారు. రాష్ట్రాభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమ లక్ష్యంగా అనేక ప్రజా సంక్షేమ అభివృద్ధికార్యక్రమాలను ప్రవేశపెట్టిన ఘనతముఖ్యమంత్రికే దక్కుతుందని తెలిపారు.అన్ని సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా మహిళలఖాతాల్లో జమ చేసి మహిళా సాధికారతను సాధించిన ఘనత కూడా సీఎంకు దక్కుతున్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించి ఏ పథకం ప్రవేశ పెట్టిన నేరుగా వారి అకౌంట్లోకి నగదు జమ చేసిన చరిత్ర ఇంతవరకు దేశంలో ఎక్కడా లేదని, అటువంటి గట్టి నిర్ణయాన్ని తీసుకున్న తొలి వ్యక్తి సీఎం జగనన్న అని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి అండగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న తనకు మద్దతుగా ప్రజలు నిలవాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. గడిచిన నాలుగు నెలల కాలంలో 29వ డివిజన్లో మూడుసార్లు పర్యటించిన జరిగిందనిడివిజన్ అభివృద్ధినిదృష్టిలో ఉంచు కొని ఇప్పటికే కోటి 50 లక్షలతో రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. అదేవిధంగా మరో కోటి 58 లక్షల రూపాయల నిధులతో సైడ్ డ్రైన్స్ నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందని ఎంపీ ఆదాల వివరించారు. రూరల్ నియోజకవర్గంలోని 29వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ లోని వెంకటరెడ్డి నగర్లో రూ.60 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి నిర్మాణ పనులకు శనివారం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు,ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మాజీడీసీసీబీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి,నగర మేయర్ పొట్లూరి స్రవంతి, సీనియర్ నాయకులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, సీహెచ్ హరిబాబు యాదవ్, స్థానిక కార్పొరేటర్ డాక్టర్ షేక్ సత్తార్ తదితరులు విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగా రెడ్డి, క్లస్టర్ అధ్యక్షులు టీవీయస్ కమల్, పార్టీ సిహెచ్ సూరిబాబు,కొండ సాయి రెడ్డి, హరిబాబు, పట్టాభి రామిరెడ్డి కడప ప్రభాకర్, జాకీర్, రంతుల్లా, ముజీబ్, అమర్,జాహిద్, అంజాద్ నిసార్, పెంచలమ్మ, రమణయ్య, కంకర లక్ష్మి, శారద, జ్యోతి రెడ్డి, నాగరాజు, చంద్ర, స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, తాళ్లూరి అవి నాష్, కూకాటి ప్రసాద్ రావు, కో ఆప్షన్స్ సభ్యులు నూనె మల్లికార్జున యాదవ్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్ రియాజ్, జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్, క్లస్టర్స్ అధ్యక్షులు బెజవాడ మేఘనాథ్ సింగ్,జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, డివిజన్ ఇన్చార్జీలు సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి, నీళ్ల సునీల్ యాదవ్, ఉడత మురళి యాదవ్, షేక్ నవాబ్ జాన్, రొంపిచర్ల సుబ్బారెడ్డి, పుల్లూరు చంద్రమౌళి, బోయిల్లా ఆదిరెడ్డి, అయిరెడ్డి సుబ్బారెడ్డి, దువ్వూరు గోపాల్ రెడ్డి, దేవి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఇస్మాయిల్ ఖాదరి, చెన్నారెడ్డి హరి చంద్రారెడ్డి, మల్లెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, కువ్వాకొల్లు బాబ్జి యాదవ్, తురక సూరిబాబు, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, కొండేటి శివారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ స్వర్ణ జీవన్ ప్రసాద్, కొండేటి నరసింహా రావు, ఏ. వినోద్ కుమార్ రెడ్డి, మహిళా నాయకురాలు నందూరి హరిత రెడ్డి, మైపాడు అల్లాబక్షు, తలారి విటల్ బాబు, బి ప్రదీప్ రెడ్డి, షేక్ మహమ్మద్ వల్లి, రమణ రాజు, హంషిద్ అలీ, వేమిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, ఓ మురళి రెడ్డి, కొండేటి రఘు రాం రెడ్డి, టి శ్రీధర్ , నాయబ్ రసూల్, ఖాదర్ మస్తాన్, జగదీష్, అజీజ్, ఆరవ కామాక్షి, అశోక్ దాస్, సంధాని భాష, సతీష్, బండి వెంకట ప్రసాద్, జిమ్ వంశీ, తదితరులతోపాటు స్థానిక డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

షిఫ్ట్ ఆపరేటర్ భానుచందర్‌కు మద్దతు :మాజీ మంత్రి సోమిరెడ్డి

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలు మండలం వీరంపల్లి గ్రామ సబ్ స్టేషన్ లో షిఫ్ట్ ఆపరేటర్ గా పనిచేస్తున్న భానుచందర్ ఇటీవల విధులు నుండి తొలగింపునకు గురైన విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో మాజీ మంత్రి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శనివారం రిలే నిరాహార దీక్ష చేస్తున్న సందర్భంగా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ వైసీపీ పాలనలో అరాచకం రోజు రోజుకు పెరిగిపోయిందని, రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. చిన్నపాటి ఉద్యోగం నిరుపేద కుటుంబం నోరు కొట్టే ప్రయత్నం చేయడం దారుణం అన్నారు. భానుచందర్‌కు ఉద్యోగం ఇచ్చేవరకు తమ పోరాటం సాగుతుందని తెలిపారు.వైసిపి అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని,భవిష్యత్తులో వైసిపి తగిన మూల్యం చెల్లించుకుంటుందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం మంత్రి కాకాని కనుసన్నల్లో నడుస్తున్న అధికారులను వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి, పొన్నూరు రామకృష్ణయ్య ,బొమ్మి సురేందర్ రెడ్డి,మదు నాయుడు, యానాది నాయుడు, వెడిచర్ల వెంకటరమణా రెడ్డి, సాని వెంకటరమణయ్య ,చల్లగిరి ప్రసాద్, ప్రతాప్, విజయ్ చింతల వెంకటేశ్వర్లు,రాజా గౌడ్. పొట్టేళ్ళ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బకాయిలపేరుతో వినియోగదారులమోసం చేస్తున్న ఆన్‌లైన్ ముఠాలు-ఎస్ఈ



విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మా సంస్థ నుండి మీ సర్వీసు డిస్ కనెక్షన్ చేస్తామని ఏటువంటి ఫోన్ కాల్ రాదు. వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి. మా సంస్థకు సంబంధించిన ఎపి ఎస్పీ డిసియల్ యాప్‌లో కానీ, ఫోన్ పే,గూగుల్ పే వంటి ఖచ్చితమైన యాప్స్‌లోనే బిల్లులు చెల్లించండి విద్యుత్ భవన్‌లో సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ మాట్లాడుతూ కరెంటు బిల్లు బకాయిలు ఉన్నా రంటూ ఎస్ఎంఎస్ పంపించి డబ్బులు దోచుకునే ఆన్ లైన్ ముఠాలు ఎక్కువయ్యాయని విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వి.విజయన్ తెలిపారు. మా సంస్థ నుండి మీ సర్వీస్ డిస్ కనెక్షన్ చేస్తామ అని ఎటువంటి ఫోన్ కాల్ రావడం జరగదు, కావున వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలి. మీరు రకరకాల యాప్స్ లో డబ్బులు చెల్లించకుండా మా సంస్థ యాప్పే లేదా గూగుల్ పే లాంటి యాప్స్ లో చెల్లించండి.ఈ ఆన్లైన్ మోసాలు చేసేవారు ఎలా ఉన్నారంటే మొదట మనకు ఒక ఎస్ఎంఎస్ పంపుతారు మీ కరెంటు బిల్లు బకాయి ఉన్నారు కనుక మీ కరెంటు కట్ చేస్తున్నావు అని ఎస్ఎమ్ఎస్ పంపుతారు. దీనిపై అప్రమత్తంగా వుండాలన్నారు. ఆ లింకును క్లిక్ చేసి డబ్బులు చెల్లిస్తారు మనం డబ్బు పంపిన లింకు ద్వారా సైబర్ నేరగాళ్లు వెంటనే మన అకౌంట్ లోనే డబ్బులు ఖాళీ చేస్తున్నారన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-వరికుంటపాడు:మండలంలోని అశోక్ నగరం గ్రామానికి చెందిన వ్యక్తి ఉరివేసుకొని మృతి చెందాడు. స్థానిక ఎస్సై విజయ శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన షేక్ కాజా మొహిద్దిన్ అప్పులు బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోస్టుమార్టం కొరకు ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ ఘటనతో అశోక్ నగరంలో విషాదఛాయలు అలముకున్నాయి.

కావ్యకృష్ణారెడ్డికి అయ్యప్ప దీవెనలు

విశాలాంధ్ర - కావలి : తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు పట్టణంలోని 39వ వార్డులోని ఆయన నివాసంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి శనివారం పాల్గొన్నారు.ప్రజలకు దీవెనలుండాలన్నారు.

ఎస్ఐల నియామక ప్రక్రియ చేతగాని సీఎం గద్దె దిగాలి

తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ డిమాండ్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఎస్సై ఉద్యోగ నియామకాలు సమర్థవంతంగా నిర్వహించలేని ఈ వైకాపా దద్దమ్మ ప్రభుత్వం ప్రభుత్వం వెంటనే గద్దె దిగిపోవాలి అని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ డిమాండ్ చేశారు, ఎస్సై ఉద్యోగ నియామకాల్లో కూడా కక్కుర్తి పడ్డ ప్రభుత్వం జగన్ ప్రభుత్వమని, నాసిరకం సెన్సార్లు వాడి అర్హులను అనర్హులుగా ప్రకటించారని, అర్హత లేని సెన్సార్ కంపెనీకి టెండర్ కట్టబెట్టి, వారి వద్ద కమిషన్ల రూపం లో పెద్ద అవినీతి జరిగిందన్న అనుమానం అభ్యర్థులలో నెలకొని ఉందన్నారు. 2016, 2018 పోలీస్ నోటిఫికేషన్‌లో హైట్ సరిపోయిన అభ్యర్థులు ఇప్పటి రిక్రూట్మెంట్లో హైట్ సరి పోలేదని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు, సెన్సార్లు లోప భూయిష్టంగా ఉండడంతో రాష్ట్ర వ్యాప్తంగా 5700 మంది గతంలో రిక్రూట్మెంట్‌లో ఎత్తు ఉన్నా, ఈ ప్రభుత్వం చేసే భర్తీలో 1,2 సెంటి మీటర్ల ఎత్తు తక్కువగా ఉన్నారని అనర్హులుగా ప్రకటించిన క్రమంలో 94 మంది నిరుద్యోగులు గత నోటిఫికేషన్ లో మేము ఎత్తు సరిపోయాం ఇప్పుడు ఎందుకు ఎత్తు సరిపోలేదని మళ్లీ మమ్మల్ని ఎత్తు కొలిచి పరీక్ష పెట్టాలని రిట్ దాఖలు చేయగా హైకోర్టు వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చి ప్రభుత్వం కు ముట్టికాట వేసిందని, ఎస్సై పోస్టుల పక్రియలో స్టే విధించిందని, సక్రమంగా ఉద్యోగాల నోటిఫికేషన్ భర్తీ చేయలేని ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, నిరుద్యోగులను మోసం చేస్తున్న జగన్ రెడ్డి కి ఒక్క నిమిషం కూడా ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదని, కొన్ని లక్షలమంది నిరుద్యోగుల జీవితాలతో చలగాటం ఆడుతున్న వ్యక్తి గా, అసమర్ధ ముఖ్యమంత్రిగా చరిత్రలో జగన్ రెడ్డి నిలిచిపోతాడని ప్రసాద్ విమర్శించారు, తల్లిదండ్రులు కూలి నాలి చేసుకొని ఒక పూట తిని తినక తమ బిడ్డ ప్రభుత్వ ఉద్యోగి అవతారని అప్పుచేసి మరి చదివిస్తే వారి జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని, ఐదు సంవత్సరాలుగా గ్రౌండ్ చుట్టూ తిరిగి పోలీస్ ఉద్యోగం ఎలా అయినా సంపాదించాలి ప్రజలకు సేవ చేయాలని కోటి ఆశలతో ఎదురు చూస్తున్న అభ్యర్థుల గొంతు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నిలువునా కోసాడని అంటూ తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ ఘాటుగా విమర్శించారు.